రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని కంటి పరీక్షలు చేయించుకోవాలని రాష్ట్ర హోం శాఖామాత్యులు నాయిని నర్సింహారెడ్డి అన్నారు.

బుధవారం ముషీరాబాదు మండలం అడిక్‌మెట్ కమ్యూనిటి హాలు నందు మేయర్ బొంతు రామ్మోహన్, ఎంపి దత్తాత్రేయ స్థానిక ఎంఎల్ఎ లక్ష్మణ్‌తో కలిసి కంటి వెలుగు కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంపి కమిషనర్ జనార్థన్ రెడ్డి, జిల్లా కలెక్టరు యోగితారాణా, స్థానిక కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారతదేశంలోనే మొదటిసారిగా రాష్ట్రంలో ప్రజలందరూ కంటి పరీక్షలు చేసి, మందులు, అద్దాలు, అవసరమైన వారికి శస్త్రచికిత్సలు ఉచితంగా అందించే కార్యక్రమాన్ని రూపొందించారన్నారు. ఈ కార్యక్రమం 5 నెలల పాటు నిర్వహిస్తారని, ప్రతి ఒకరు కంటి పరీక్షలు చేయించుకొని నేత్రాలను కాపాడుకోవాలన్నారు. ఈ వైద్య శిబిరాలలో స్థానిక కార్పొరేటర్లు, స్వచ్ఛంధ సంస్థలు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలన్నారు. పేదప్రజలకు ఆర్థిక సహాయం అందించేందుకు కళ్యాణలక్ష్మి, ఇతర అనేక అభివృద్ధి పథకాలు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని ప్రజలందరూ వాటిని వినియోగించుకొని ఆరోగ్య తెలంగాణా, బంగారు- తెలంగాణా నిర్మించడంలో భాగస్వాములు కావాలన్నారు.

మేయర్ బొంతు రామ్మోహాన్ మాట్లాడుతూ అంధరహిత ఆరోగ్య తెలంగాణా ఏర్పాటుకై బంగారు తెలంగాణాలో ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని, కంటిని నిర్లక్ష్యం చేయకుండా కంటి పరిక్షలు చేయించుకోవాలని ప్రభుత్వ నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరూ వినియోగించుకోవాలన్నారు.

సికింద్రాబాదు పార్లమెంట్ సభ్యులు బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ విద్య భవిష్యత్తును, వైద్యం జీవితాన్ని కాపాడుతుందని, వయసుతో సంబంధం లేకుండా అన్ని వయసుల వారు కంటి పరీక్షలు చేయించుకోవాలని, మరణానంతరం నేత్రదానం చేసి కళ్లు లేని వారికి చూపు ప్రసాదించాలని సూచించారు.

జిహెచ్ఎంసి కమీషనర్ జనార్థన్ రెడ్డి మాట్లాడుతూ సిబ్బంది తెలిపిన ఆహ్వాన పత్రం మేరకు కంటి పరీక్షలు చేయించుకోవాలని, కంటి సమస్యలు ముదిరి శస్త్రచికిత్స దాకా వెళ్లకుండా మొదటి దశలోనే వైద్య పరీక్షలు అందరూ చేయించుకొన్నారు. ఉదయం 9.00 నుండి సాయంత్రం 4.00 గంటల వరకు కంటి పరీక్షలు చేస్తారని తెలిపారు.

జిల్లా కలెక్టరు యోగితారాణా మాట్లాడుతూ ప్రజలలో 66 శాతం మందికి సరైన సమయంలో వైద్య అందించడం ద్వారా అంధత్వం నివారించవచ్చని అన్నారు. వీరిని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారని 92 వైద్య శిబిరాలను జిల్లాలో ఏర్పాటు చేసినట్లు ప్రజలందరూ స్థానిక శిబిరాలలో కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. అవసరమైన మెరకు శస్త్రచికిత్సలు ప్రభుత్వ ఆసుపత్రులలో చేయిస్తారని తెలిపారు.

ఈ సందర్భంగా బిసి లబ్దిదారులకు నూరు శాతం సబ్సిడీతో మంజూరు చేసిన చెక్కులను పంపిణీ చేసారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కమీషనర్లు భాస్కరాచారి, హరిచందన, ఆర్డిఓ చంద్రకళ, డిఎంఅండ్హెచ్ఓ వెంకటి, కంటివెలుగు నోడల్ ఆఫీసర్ నాగార్జున, ముషీరాబాదు ఎంఆర్ఓ, కార్పొరేటర్ హేమలత జయరాంరెడ్డి, అధికారులు, సిబ్బంది, ఇతరులు పాల్గొన్నారు.

---

సహాయ సంచాలకులు, స.పౌ.సం .శాఖ, హైదరాబాద్ కార్యాలయము వారిచే జారీ